# అర్హులందరికీ డబుల్ ఇళ్లు కేటాయించాలి

### సిపియం జిల్లా కార్యదర్శి జయరాజు

**కంది, జులై 8, ప్రభాతవార్త:** కంది మండలంలోని ఆయా గ్రామాల్లోని పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన కందిలో సిపిఎం బృందం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మండల కేంద్రమైన కంది, ఆరుట్ల గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులకు కేటాయించాలన్నారు. స్వంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ అద్దెలు చెల్లించుకోలేక అవస్థలు పడుతున్న పేదలకు వెంటనే డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని జయరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి బాధ్యులు ఎం నర్సింలు, సంతోష, సుజాత, ఆనంద్, పాషా, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# మాతా శిశు ఆరోగ్య కేంద్రం పనుల పరిశీలన

**గజ్వేల్ టౌన్, జూలై 8, ప్రభాతవార్త :** గజ్వేల్ పట్టణంలో వంద పడకలతో మాతా శిశు ఆరోగ్య కేంద్రం నిర్మించడం జరుగుతుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించి మాట్లాడారు. హైదారాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి ధీటుగా మాతా శిశువులకు అధునాతమైన వైద్య పరీక్షలను గజ్వేల్‌లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం అందిస్తుందన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు సమానంగా మాతా శిశువులకు అధునాతనమైన వైద్య పరీక్షలు అందించడానికి హైదారాబాద్ ఆసుపత్రులకు వెళ్లకుండా గజ్వేల్‌లోనే సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావుల సహకారంతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందన్నారు. త్వరలోనే ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. గజ్వేల్ ప్రజలు అదృష్టవంతులని గజ్వేల్ అన్ని హంగులతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేపట్టిన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఎఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ ఆత్మకమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, ఉమర్, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

# రక్తదానం కంటే మించిన దానం మరొకటి లేదు

### జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిణి

**రామాయంపేట,(హవేలీ ఘనపూర్) జూలై8, ప్రభాతవార్త:** ఆపద సమయంలో ఒక రక్తదాత నలుగురి ప్రాణాలను కాపాడవచ్చుని, రక్తదానం అన్ని దానములకన్న ఉత్తమమని మెదక్‌జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. శనివారం నాడు హవేళి ఘనపూర్ మండలంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో సర్ధన సేవా సమితి ఆధ్వర్యంలో సర్ధన గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎస్పీ పాల్గొని యువతకు రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మారుమూల ప్రాంతాలకు రెడ్ క్రాస్ సేవలు విస్తరింప చేయాలని సూచించారు. సర్ధన గ్రామంలో గ్రామ సొసైటి,ఇండియన్ రెడ్ క్రాస్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటి జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వరకు, 45 కేజిల పైన బరువు ఉన్న ప్రతి యువతీ,యవకులు కూడ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి కార్యదర్శి సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ యువతను ఒక తాటిపై నిలపడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డిజి శ్రీనివాస్ శర్మ, మేనేజింగ్ కమిటి సభ్యులు యాదగిరి, కైలాసంలు పాల్గొని శిభిరంలో పాల్గొని సేవలు అందించారు. కార్యక్రమంలో సర్ధన సేవా సమితి గౌరవ అధ్యక్షులు బాల్ కిషన్,కోశాధికారి వేంకటేశం, గ్రామ సర్పంచి సుభాష్, సర్ధన సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆగిఉన్న లారీని ఢీకొట్టిన డిసిఎం

### ఒకరు మృతి, మరొకరికి గాయాలు

**వర్గల్, జులై 8 (ప్రభాతవార్త):** ఆగిఉన్న లారీని డిసిఎం డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన వర్గల్ మండలం గౌరారం గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గౌరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌లోని కాటేధాన్‌లో గల ప్లాస్టిక్ కంపెనీలో ఒరిస్సా రాష్ట్రం జాజ్‌పూర్ జిల్లా బీతన గ్రామానికి చెందిన సుశాంత్‌కుమార్‌రౌత్(32) డిసిఎం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 6వ తేదీన సుశాంత్‌కుమార్‌రౌత్‌తో పాటు ఫిరోజ్‌ఖాన్, బజరంగ్, భీమ్లేష్‌లు ఎపి28 టిసి9956 నెంబర్‌గల డిసిఎంలో మహారాష్ట్రకు వెళ్ళి అక్కడ ఆయిల్ మడ్డి డ్రమ్స్ లోడ్ చేసుకొని హైద్రాబాద్‌కు వస్తుండగా ఫిరోజ్‌ఖాన్ డిసిఎం నడుపుతుండగా మిగతా ముగ్గురు క్యాబిన్‌లో కూర్చున్నారు. శనివారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో గౌరారం గ్రామ శివారులోకి చేరుకోగానే మరో వాహనాన్ని ఓవర్‌టెక్ చేయబోయి రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టారు. దీంతో సుశాంత్‌కుమార్‌రౌత్, బజరంగీలకు తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు వారిని పరిశీలించగా సుశాంత్‌కుమార్‌రౌత్ అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. తీవ్ర గాయాలైన బజరంగ్‌ను మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రక్షణ చట్టం తేవాలని పోస్టుకార్డు ఉద్యమం షురూ



పిఎం,సిఎంలకు పోస్టుకార్డులు పంపుతున్న న్యాయవాదులు

**సంగారెడ్డి టౌన్, జులై 8, ప్రభాతవార్త:** న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని న్యాయవాదులు పోస్టకార్డుల ఉద్యమాన్ని శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ప్రారంభించారు. పట్టణంలోని శాంతి నగర్ కాలనీలోని టిపిటిఎఫ్ భవన్‌లో న్యాయవాదులు సమావేశమై తాము ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులపై ప్రధానంగా చర్చించారు. న్యాయాన్ని కాపాడే న్యాయవాదులపై దాడులు జరిగితే న్యాయవాదులకు రక్షణ లేకపోతే ఎలాగంటూ రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తేవాల్సి ఉందని, అందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోది, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావులకు న్యాయవాదులు వేరు వేరుగా పోస్టు కార్డుల ద్వార వినతి చేశారు. పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రతి బార్ అసోసియేషన్ నుంచి ప్రతి న్యాయవాది విధిగా చేపట్టాలని సూచించారు. న్యాయవాదులు మహ్మద్ నిజామోద్దిన్, బి శ్రీనివాస్, వినీల రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టిశ్రీనివాస్, యాదయ్య, భాస్కర్, ఖాలేద్, అదిల్, రవి, సుభాష్, రాములు, శ్రీకాంత్, యాదగిరి, మహేష్, విష్ణు, వెన్నెల, రమేష్ బాబు, స్వాతి, పద్మారావు, మనోహర్, సామాజిక కార్యకర్తలు శ్రీదర్, మహేంద్ర, చంద్రకాంత్, శివ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన : ఎంపి

**మిరుదొడ్డి, జూలై 8, ప్రభాతవార్త :** ఇటీవల అనారోగ్యంతో పాటు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎ ంపిపి గజ్జల సాయిలు, అత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జడ్పీటిసి లక్ష్మీ లింగంలు శనివారం పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అయన వెంట వైస్ ఎంపిపి పోలీసు రాజులు, సర్పంచ్ కిష్టయ్య, ఉప సర్పంచ్ దిలీప్‌రెడ్డి, నాయకులు చిరంజీవి, లింగం, హైమద్, ప్రసాద్ పాల్గొన్నారు.

# పోడు రైతులపై అటవీశాఖ కేసులు ఎత్తేస్తాం!

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**నర్సాపూర్, జులై 8, ప్రభాతవార్త:** పోడు భూముల విషయంలో అటవీ శాఖ అధికారులు గిరినులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసేందుకు కృషి చేస్తామని,. అదేవిదంగా ఇప్పటినుండి అటవీశాఖ అధికారుల వేధింపులు ఉండవని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు హాజరయ్యి పోడుభూముల లబ్దిదారులకు పట్టాలను అందజేశారు. ఈసమావేశంలో మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొనగా ఈ సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా గ్రాంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా అదనపు కలెకక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేశ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ. గత ఎన్నో ఏండ్ల నుండి పోడుభూములను సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్న గిరిజనులకు నేడు పోడుభూముల పట్టాల పంపిణీతో పోడు భూముల సమస్య పరిష్కారమయ్యిందన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 517 ఎకరాలకు గాను 610 మంది గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కిందన్నారు. పోడు భూములు పట్టాలు పొందిన గిరిజనులకు10 ప్రయోజనాలున్నాయని గుర్తు చేశారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో గిరిజనులకు చేసిందేమిలేదని ఆయన ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతసిఎం కెసిఆర్ అధ్వర్యంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్‌లు పెంచాడని తెలిపారు. కోట్లు ఖర్చు పెట్టి 24 గంటల కరెంట్‌ను ఉచితంగా గిరిజన తండాలకు అందిస్తున్నారన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తానని మాట ఇచ్చిన సిఎం కెసిఆర్ 3146 తండాలను గ్రామ పంచాయ తీలుగా చేసిన ఘనత కెసిఆర్ దేన్నారు.పోడు భూముల పట్టాలు పొందిన గిరిజనులకు రైతుబంధు, రైతుభీమా తదితర పథకాలకు అర్హులని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజన తండాల అభివృద్ధి కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందనిఈ సందర్భంగా ప్రతి తండాలోసిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. హైదారాబాద్‌లో బంజారా భవన్ నిర్మించినది సిఎం కెసిఆర్ అని ఆయన గుర్తు చేశారు. గుడిసెలు లేని నియోజక వర్గంగా నర్సాపూర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. అదేవిదంగా మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పోడు భూముల పట్టాలను 610 మంది గిరిజనులకు పోడు భూముల పట్టాలను అం దించామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి ఒక వైపు సంక్షేమం మరొక వైపు నడిపిస్తున్నాడని అన్నారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు గత ప్రభుత్వాలు గిరిజనులను విస్మరిం చారని ప్రస్తుత టిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి పాటపడుతుందని అన్నారు. ఈ సందర్బంగా రాష్రటన మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి మాట్లాడు పోడు భూమూల పట్టాలు పొందిన గిరిజన రైతులను భూ హక్కు దారులుగా గుర్తించడం జరుగుతుందన్నారు.ఈమేరకు వారు రైతుబంధు, రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు ప్రజలంతా, గిరిజనులంతా సిఎం కెసిఆర్‌ను ఆశీర్వదించి మరోమారు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా గ్రాంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేష్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూ ర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, శివ్వంపేట జడ్పిటీసీ పబ్బ మహేశ్‌గుప్త, పిప సిఎస్ చైర్మన్ రాజుయా దవ్, ఎంపిపి హరికృష్ణ, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, నాయకులు కాగేశ్, కృపాచారి, ఆంజనేయులుగౌడ్ తదిత రులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో గిరిజన మహిళలకు పోడు భూముల పట్టాలను అందజేస్తున్న మంత్రి హరీష్‌రావు

# మంజీరా నదిపై బ్రిడ్జి నిర్మాణం ఎంతో ఉపయోగం

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

**కొల్చారం, జూలై8 ప్రభాతవార్త:** ఏడుపాయలకు వెళ్లే మంజీరా నదిపై బ్రిడ్జి నిర్మాణం ఇక్కడి ప్రాంత ప్రజలకు, భక్తులకు సౌకర్యార్థం కావడం ఎంతో సంతోషంగా ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు అన్నారు. శనివారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ శివారులోని టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే మంజీరా నదిపై నిర్మించిన మూడు బ్రిడ్జిలను ప్రారంభించారు. పోతంశెట్టిపల్లి శివారులో శ్రీ ఏడుపాయల దేవస్థానానికి వెళ్లే దారిలో మంజీరా నదిపై నూతనంగా 31 కోట్లతో నిర్మించిన బ్రిడ్జిలను నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషాలు ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషాలను ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏడుపాయలకు వెళ్లే రహదారి ప్రక్కన మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం అంసానిపల్లి గ్రామానికి చెందిన గోల్పుల శంకరయ్యకు 1 లక్షా 25 వేల ఎల్‌వోసిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ ఇక్కడ బ్రిడ్జిల నిర్మాణంతో ఇక్కడి ప్రాంత రైతులకు, దుర్గ భవాని ఆలయానికి వెళ్లే భక్తులకు సులభతరం అయిందని, ఏడుపాయల అమ్మవారి దయతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఏడుపాయల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి నిధులను విడుదల చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఇరిగేషన్ ఏఈ ఏసయ్య, మెదక్ డీఎస్పీ సైదులు, ఏడుపాయల ఈవో శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్త, యువత విభాగం అధ్యక్షులు తుక్కాపూర్ సంతోష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, బ్రిడ్జి కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏడుపాయల డైరెక్టర్ కొమ్ముల యాదాగౌడ్, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్, సర్పంచి గడ్డమీది నాగరాణి, ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సర్పంచి నెల్లి కిష్టయ్య, బీఆర్ఎస్ నాయకులు గజిని వెంకట్‌గౌడ్, రవితేజారెడ్డి, రాజాగౌడ్, సోమ నర్సింలు, రాజు, శ్రీకాంత్, రాయన్న, చిట్యాల యాదయ్య, ముత్యంగా సంతోష్‌కుమార్, పాండు నాయక్, ఉప సర్పంచి వినోద్ నాయక్, శ్రీకాంత్, సందీప్, వడ్ల లక్ష్మీపతి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంజీరా నదిపై నూతనంగా నిర్మించి బ్రిడ్జిను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# ఉద్యోగుల పాలిట ఉరితాడుగా సీపీఎస్ విధానం

### టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట ఉరితాడుగా మారిందని టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, తెలంగాణ స్టేట్ కంట్రీబుట్రీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దేవరాజులు అన్నారు. పాత పెన్షన్ సాధన కోసం టిఎస్‌సీపీఎస్‌ఈయు అధ్వర్యంలో ఈనెల 16న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో ప్రారంభం కానున్న పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర గోడ పత్రికను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో అవిష్కరించి వారు మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం సాధించేందుకు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాత పెన్షన్ సాధన సంకల్పయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన సిఎం కెసిఆర్ రాష్ట్రంలోని 1,72,000 సిపిఎస్ ఉద్యోగుల కోసం ఆలోచించడం లేదన్నారు. ఉదో ్యగ, ఉపాధ్యాయులందరూ ఏకమై సీపిఎస్ విధానాన్ని రద్దు చేసుకుంటామన్నారు. సంకల్ప యాత్ర జూలై 27న సిద్దిపేటకు చేరుకుంటుందని ఈ సందర్భంగా నిర్వహించ తలపెట్టిన సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోతే 'అభి నహితో కబీ నహి' అనే నినాదంతో అగస్టు 12న పెద్ద యెత్తున్న ఛలో హైదారాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రమ్‌రెడ్డి, తెలంగాణ స్టేట్ కంట్రీబుట్రీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శశికుమార్, యూటిఎఫ్, తపాస్, పిఆర్‌టియూ, ఎస్‌జీటీ, పిఈటిఎ, డిటిఎఫ్, ఎస్‌టియూ, పిపిటీఎస్, టిఎస్‌పిటిఎ, రెవెన్యూ ఎంప్లాయిస్ యూనియన్, టిఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వె ంకటరాజం, రంగారావు, భూపాల్, యాదగిరి, సురేష్‌కుమార్, రవి, సతీష్, రాజిరెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీరామ్, సిద్ది వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

### పారునంది అమరేందర్

**హుస్నాబాద్, జూలై08, ప్రభాతవార్త**

మండలంలోని పోతారం గ్రామంలో గల మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులను అకారణంగా చితకబాదడంతో పాటు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తల్లి తండ్రుల ద్వార తెలుసుకున్న జై భీమ్ యూత్ ఇండియా జిల్లా అధ్యక్షులు పారునంది అమరేందర్ శనివారం రోజున పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెల్లారు.విద్యార్థులను అకా రణంగా కొడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న దృశ్యం

# అల్వాలలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపి

**మిరుదొడ్డి, జూలై 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్వాలలో శనివారం మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను బులెట్‌పై పరిశీలించారు. అయన వెంట ఎంపిపి గజ్జల సాయిలు, అత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జడ్పీటిసి లక్ష్మీలింగం, వైస్ ఎంపిపి పోలీసు రాజులు, సర్పంచ్ కిష్టయ్య, ఉప సర్పంచ్ దిలీప్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

# ఏ వ్యక్తి పేదరికంతో న్యాయం కోల్పోవద్దు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్,రఘురాం, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఏ వ్యక్తి పేదరికంతో న్యాయం కోల్పోవద్దని..పేదవారికి ఉచిత న్యాయ సేవ అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ రఘురాం, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డిలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదారాబాద్ జిల్లా లీగల్ సర్వీసు అథారిటీ, సిద్దిపేట అధ్వర్యంలో శనివారం నల్సా మాడ్యూల్ క్యాంపు(పేదరిక నిర్మూలన పథకం సమర్థవంతంగా అమలు చేయడం) 2015 కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ట్రాన్స్ జెండర్లకు సమాన హక్కులు కల్పించి వారికి అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్క ట్రాన్స్‌జెండరు గుర్తింపు కార్డు తీసుకోవాలని అందుకు కావాల్సిన ధృవీకరణ పత్రాలు అందిస్తే న్యాయ సేవాధికార సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. గుర్తింపు కార్డు తీసుకోవడం వలన ఏదైనా లబ్ది పొందే అవకాశం ఉంటుందన్నారు. పేదరికం శాపం కాదని పేద వారికి న్యాయం అందజేయాలనే ఉద్దేశంతో లీగల్ సర్వీసెస్ అథారిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు ఆర్థిక స్థోమత లేని పేదవారికి ఉచిత న్యాయం అందిచేందుకు న్యాయ సేవాధికారిత సంస్థ పని చేస్తుందన్నారు. అనేక కేసుల్లో కక్షిదారులను సమన్వయ పరిచి వారిని ఒప్పంచి రాజీయే రాజ మార్గమని రాజీ కుదుర్చడం ఒక ప్రధాన ఉద్దేశ్యమన్నారు. నేషనల్ లోక్ అదాలత్ లక్షల్లో కేసులు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. న్యాయవాదులు,పోలీసులు, కక్షిదారులు, సిబ్బంది, అధికారులు సమన్వయంతో లోక్ అదాలత్ విజవంతంగా నడిపిస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లీగల్ సెల్ అథారిటీలో ట్రాన్స్ జెండర్లకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో ఇక నుంచి జెండర్ ప్రొవిజన్ అప్లికేషన్లలో కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథా రిటీ కార్యదర్శి న్యాయమూర్తి స్వాతిరెడ్డి, ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. భవాని, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి మిలింద్ కాంబ్లే, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు సౌమ్య, వల్లాల శ్రావణి యాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు దేవునూరి రవీందర్, న్యాయవాదులు లక్ష్మీనారాయణ, పత్రి ప్రకాష్, వెంకటలింగం, కనకయ్య, బాలయ్య, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సిద్దిపేటలోని 20 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు, టి.రాజు, షేక్ గౌసోద్దీన్ ఇద్దరికీ లేబర్ కార్డులు, వ్యవసాయ లబ్దిదారులకు సీడ్స్, మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు.

## ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలి

**జంపన ప్రతాప్**



1వ వార్డు కంసారి బజార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న జంపనప్రతాప్

అడ్డగుట్ట, జులై 8 ప్రభాతవార్త: ప్రజా ధనం వృథా కాకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. శనివారం 1వ వార్డులోని బోయిన్‌పల్లి కంసారి బజార్, జయనగర్, వాయు నగర్, చిన్నతోకట్ట ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో తరుచుగా డ్రైనేజీ పైప్‌లైన్లు మార్చడంతో లక్షలాధి రూపాయల ప్రజా ధనం వృథా అవుతుందన్నారు. ప్రజా ధనం వృథా కాకుండా సిఈఓ దృష్టికి తెచ్చి మ్యాన్‌హోల్స్, డ్రైనేజీ పైప్‌ల మరమ్మతుల్లో నాణ్యత ప్రమాణాలతో జరిగే విధంగా చేపట్టాలని సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు.

## అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి

**మంత్రి తలసాని**



5వ వార్డు మహాత్మ గాంధీ నగర్‌లో నల్లపోచమ్మ దేవాలయం గోపురంను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో మన్నెక్రిషాంక్, గజ్జెల నాగేశ్, శ్రీగణేష్, గొల్లకిట్టు, గంట రాజు

కంటోన్మెంట్, జులై 8 ప్రభాతవార్త: అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కంటోన్మెంట్ 5వ వార్డు మహాత్మగాంధీ నగర్లలో ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మవారి గోపురం, కమాన్‌లను మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బిఆర్ఎస్ నేతలు ఎన్.శ్రీగణేష్, సి.క్రిష్ణ యాదవ్, గొల్లకిట్టులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తెలకుంట సతీష్ గుప్త, ఆలయ అభివృది కమిటీ ప్రతినిధులు గంట రాజు, మల్లప్ప, నాగరాజు, బీమప్ప, వెంకటప్ప, కన్నప్ప, గంట సాయిరామ్, గద్దం రాజు తదితరులు పాల్గొన్నారు.

## రచయిత జావేద్‌కు డా. సినారె జాతీయ సాహిత్య పురస్కారం

నాంపల్లి, జులై 8 ప్రభాతవార్త : ప్రముఖ హిందీకవి, సీని రచయిత, గీతకర్త జావేద్ అక్తర్‌కు 2023 సంవత్సరానికిగాను విశ్వంభర డా. సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారానికి శ్రీమతి సుశీలా నారాయణ ట్రస్ట్ ఎంపిక చేసినట్లు ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సి.గంగ, ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్యలు మీడియాకు తెలిపారు. జంజీర్, దీవార్, షోలే, హాథీమేరే సాథీ, సీతా ఔర్ గీత, డాన్, త్రిశూల్ వంటి విజయవంతమైన హిందీ సినిమాలకు సలీంతో కలిసి రచన చేయడంతోపాటు సాగర్, మిస్టర్ ఇండియా, బేతాబ్, అర్జున్, లక్ష్య వంటి విశేష ప్రజాదరణ పొందిన చిత్రాలకు స్వీయరచన చేసిన జావేద్ 5 సార్లు జాతీ ఉత్తమ గీతరచయిత పురస్కారాన్ని, ఆరుసార్లు ఫిలిమ్‌ఫేర్ ఉత్తమ గీతరచయితగా, నాలుగుసార్లు ఉత్తమ స్క్రిప్ట్‌రైటర్‌గా ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకోవడంతోపాటు రాష్ట్రపతిచే నియమింపబడిన రాజ్యసభ సభ్యుడుగా సేవలందించారు. ఈ నెల 29న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రత్యేకంగా జరిగే జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి ఉత్సవంలో ప్రముఖ అతిథుల చేతులమీదుగా జావేద్‌ను ఘనంగా సత్కరించి పురస్కారంతోపాటు 5లక్షల రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేయనున్నట్లు గంగ, చెన్నయ్యలు వివరించారు.



వరంగల్‌లో జరిగే ప్రధాని మోదీ సభకు భయలుదేరిన మహాలక్ష్మీరామన్‌గౌడ్

## 'చలో వరంగల్' సభకు బిజెపి కార్యకర్తలు

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త: వరంగల్‌లో ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి తమవంతులో భాగంగా హిమాయత్‌నగర్ డివిజన్ నుంచి ఆనేక మంది బిజెపి కార్యకర్తలు 'చలో వరంగల్' కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం ఉదయం హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు హిమాయత్ నగర్ నుంచి వరంగల్‌కు భయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీరామన్‌గౌడ్ మాట్లాడుతూ వరంగల్‌లో ప్రధాని పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, ఈ సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభలో బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విజయసంకల్ప సభకు భారీగా తరలివెళ్లిన బిజెపి నాయకులు



గుడిమల్కాపూర్ నుండి తరలివెళ్లిన బీజేపీ నాయకులు

మెహిదీపట్నం, జులై 8, ప్రభాతవార్త : వరంగల్‌లో నిర్వహించిన విజయసంకల్ప సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతుండడంతో శనివారం కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు దేవర వంశీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెల్లారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రానికి అత్యదికంగా నిధులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కేంద్రప్రభుత్వం నిధులతోనే నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తరలివెళ్లిన వారిలో సీనియర్ నాయకులు గంగాధర్, నామ యాదగిరినేత, సందేశ్ యాదవ్, సుధాకర్ యాదవ్, ప్రభుపూజారి, రక్షిత్ సాగర్, నాగరాజు, శివరాజ్ యాదవ్, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రధానీ మోదీ సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు



ప్రధానమంత్రి మోదీ సభకు తరలివెళ్లిన బిజెపి నేతలు

**చిక్కడపల్లి..** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభకు గాంధీనగర్ డివిజన్ నుంచి బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, నేతలు జి.దామోదర్, శ్రీకాంత్, ఆకుల సురేందర్, ఎం.ఉమేశ్, నవీన్‌కుమార్, బాలకృష్ణ, రాజేందర్, శ్రీనివాస్, నర్సింహా, లక్ష్మణ్‌యాదవ్, సత్యేందర్, చిర్ర యాదగిరి, హనుమంతు, సుక్క యాదగిరి, సంతోష్‌కుమార్‌తో పాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి, వేలకోట్లతో తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం, కుటుంబ పాలనతో అభివృద్ధిని గాలికొదిలేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన సమాధానమే అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడమేనని అన్నారు. రాష్ట్రంలో రూ.6100కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం తెలంగాణ ప్రజల గర్వకారణమని అన్నారు.



వరంగల్ సభకు తరలివెళ్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి నేతలు



మాదాపూర్‌లో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## కన్నులపండువగా గురుసత్కార పూజోత్సవం

నాంపల్లి, జులై 8 ప్రభాతవార్త : సమాజంలో ప్రతీఒక్కరూ ముందుగా జీవితాన్ని ఇచ్చిన కన్న తల్లిదండ్రులను, తర్వాత జీవించడానికి విద్యా బోధన చేసిన గురువులను ఎల్లప్పుడూ పూజించాలని, జీవితాంతం వీరిని మరువకూడదని విజ్ఞప్తి చేసిన తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ పూర్వాధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తల్లిదండ్రులు మనకి జన్మనిస్తే, దేవుడి ఆశీస్సులందిస్తే, గురువుమాత్రం పురోగతినిందిస్తారని, గురువులేనిదే సమాజంలో ఏ అభివృద్ధేలేదని స్పష్టం చేశారు. కలకాలం గురువులను గుర్తుంచుకొని పూజాభావంతో గౌరవించాలని సూచించారు. ప్రముఖ సాంస్కృతిక సామాజిక సేవాసంస్థ హై ఆక్టేన్ ఆధ్వర్యంలో, సంస్థ అధ్యక్షుడు పి.అనిల్‌కుమార్ నిర్వహణలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన గురుపూజోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల శ్రీనివాసగుప్త విశిష్ట అతిథులు టీవి నటుడు లోహిత్‌కుమార్, వి.అంజి వల్లుమాన్, కె.రమేష్, పి.అనిల్‌కుమార్ తదితరులతో కలిసి ప్రముఖ కూచిపూడి నృత్యగురువులు డి.బాలాజీ కుమార్, బి.నరేష్‌కుమార్, టి.అనురాధ ఉదయ్, వై.మీనాక్షి తదితరులకు ఘనంగా సత్కారం చేశారు.

## కులంపేరుతో దూషించిన బిల్డర్‌పై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రేణుకుంట్ల ఎల్లయ్య

సైఫాబాద్, జులై 8 ప్రభాతవార్త: అగ్రకుల అహంకారంతో ఎరుకల కులంపేరుతో దూషించిన బిల్డర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, రేణుకుంట్ల ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదితుడైన కుతాడి కృష్ణ ఎరుకలతో కలిసి ఆయన మాట్లాడుతూ రిలయన్స్ బిల్డర్స్ అనే పేరుతో సోమూరి రాజేశ్‌కిరణ్ వద్ద కొండాపూర్‌లో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్‌రూంకు 31 లక్షల రూపాయలు కృష్ణ చెల్లించడం జరిగిందన్నారు. కాగా ఆ ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం అసలైన ఓనర్లు వి.కల్పనారెడ్డి, డా.జి.కిరణ్‌రెడ్డిలకు మొత్తం డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. రాజేశ్‌కిరణ్‌ను తన 31 లక్షలు తిరిగి చెల్లించాలని బాధితుడు కృష్ణ కోరగా అతను డబ్బులు ఇస్తానని చెప్పి రోజులు గడిపారని, ఇటీవల రాజేశ్‌కిరణ్‌ను కృష్ణ గట్టిగా నిలదీయడంతో కులంపేరుతో దూషించడమే కాకుండా తమకు పోలీసు అధికారులు, రాజకీయ నాయకులు తెలుసునని బేదిరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు యాకస్వాఇ, కుతాడికుమార్, చెరుకు రమేష్, కుతాడి మల్లేష్, ఆనంద్ ప్రకాష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కాచిగూడలో ఎమ్మెల్యే పాదయాత్ర



పాదయాత్రలో అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం కాచిగూడలోని స్ట్రీట్ నెంబరు 3, రెడ్డి హాస్టల్ లైన్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలు సుకున్నారు. స్థానిక ప్రజలు వీధి చివర చెత్తా చెదారం పెరుకు పోయిందని, కుక్కల బెడద ఎక్కువైందని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. వెంటనే సమస్యలు పరిష్కారించాలని అక్కడే ఉన్న అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.

## బోనాల ఉత్సవాలను జరుపుకోవాలని



జిటియస్ దేవాలయంలో బోనాల పండుగ చెక్కులను అందజేస్తున్న జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్

యూసుఫ్ గూడ, జులై 8, ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా బోనాల ఉత్సవాలను జరుపుకోవాలని హైదరాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. శనివారం వెంగళరావు నగర్‌లోని జిటియస్ దేవాలయంలో నియోజక వర్గంలోని ఆలయాల బోనాల ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం నుంచి చెక్కులను ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అన్ని మతాలను గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయా పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. పండుగ పర్వదినాలను శాంతి యుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీరామంజనేయ స్వామి దేవాలయం కార్యనిర్వాహణ అధికారి జియస్ నాయుడు, కార్పోరేటర్‌లు, దేదిప్య విజయ్‌కుమార్, రాజ్‌కుమార్ పటేల్, సిఎన్‌రెడ్డి, జిటియస్ దేవాలయం చైర్మన్ చిన్న రమేష్, వేణుగోపాల్ యాదవ్, డి.సంజీవ, కృష్ణమోహన్, సంతోష్, సిరాజ్, విజయ్‌సింహా, రమేష్‌నాయక్, ఎడిమధు, తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయ నేత వైఎస్ఆర్

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్ ముదిరాజ్**

చిక్కడపల్లి, జులై 8ప్రభాతవార్త: జనహృదయ నేత,మాజీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి అని తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగేశ్ మూదిరాజ్ అన్నారు. శనివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పర్వతాలు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్ మూదిరాజ్ మాట్లాడుతూ పేదల గుండెచప్పుడు వైఎస్ఆర్ అని,లక్షలాది పేద ప్రజల అభిమానాన్ని చూరగొన్న నేత అని, విలక్షణమైన రాజకీయ నాయకుడు, పట్టుదలకు పెట్టిందిది పేరు వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రాజు, వర్మ, రాములు, శివ, ఉదయ్, నాగసాయి, వల్లభ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి: సంజయ్ అగర్వాల్

మెహిదీపట్నం, జులై 8, ప్రభాతవార్త : రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడడమే తమ లక్ష్యమని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంజయ్ అగర్వాల్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరికి అందించడంలో గత పాలకులు పూర్తిగా విఫలం చెందారన్నారు. భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ దక్షిణ భారత కేంద్ర కార్యాలయాన్ని శనివారం లక్డీకపూల్‌లోని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆపార్టీ వ్యవస్థాక అధ్యక్షులు సంజయ్ అగర్వాల్, జాతీయ అధికార ప్రతనిధి ఆర్.కె.ఎం.రాజులు హాజరై ప్రారంభించారు.

## మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి

సైఫాబాద్, జులై 8 ప్రభాతవార్త: ప్రముఖ సోషలిస్టు నాయకుడు మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి కార్యక్రమం శనివారం జాతీయ భారత్ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఆయన చిత్రపటానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్ రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషలిస్టు నేత జయప్రకాష్‌నారాయణ్ నేతృత్వంలో చంద్రశేఖర్ ఆనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని పేద, మధ్యతరగతి ప్రజలకు ఏనలేని సేవలు అందించారన్నారు.

## గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్‌లో ముసలం

**☛ ఎవరికి వారే యమునా తీరే.. ఎవరి గ్రూపులు వారివే**

గోషామహల్, జులై 8 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్‌లో గ్రూపు తగదాలతో విజయం సాధించాల్సిన ఎమ్మెల్యే సీటును కోల్పోయే ప్రమాదంలో ఉంది.గ్రూపు తగాదాల మూలంగా 2021 సంవత్సరంలో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఎన్నికల్లో ఉన్న మూడు కార్పొరేటర్ల సీట్ల కోల్పోయారు.అంతటికి ముఖ్య కారణం.ఇటు ఉద్యకారులమంటూ, తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటి సారి ఇతర పార్టీల నుంచి కార్పొరేటర్లు టిక్కెట్లు దక్కించుకుని విజయం సాధించారు. రెండవ సారి కూడా వారికే కార్పొరేటర్ల టిక్కెట్లు కేటాయించడంతో ఉన్న టిఆర్ఎస్ మూడు కార్పొరేటర్లను ఓడించారు. వీరు గెలిస్తే 2023 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిక్కెట్ తీసుకుని వస్తే మళ్లి ప్రచారం చేసి గెలిపించాల్సి వస్తుందని ఏకంగా కార్పొరేటర్లను ఓడించేందుకు అంతర్గత ప్రచారం చేసి ఓడించామని చెప్పుకుంటున్నారు. 2018 స ంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా గ్రూపు తగాదాలతో బిజెపి చేతిలో ఓటమి పాలయ్యారు.ఒక వైపు స్థానిక ఎమ్మెల్యేపై కొంత వ్యతిరేకత ఉన్నప్పటికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోలేదు. 2018 సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్ధి ప్రేమ్‌సింగ్‌రాథోడ్ ఇతర పార్టీలనుంచి, టిఆర్ఎస్‌లో చేరిన నాయకులను, కార్యకర్తలను, చివరకు ఉద్యమకారులను సరిగా పట్టించుకోలేదని, అందుకే పార్టీ అభ్యర్ధి గెలుపుకోసం సక్రమంగా పని చేయలేదని జోరుగా అప్పట్లో ప్రచారం జరిగింది.గతంలో బిజెపి నుంచి గెలిచిన ప్రేమ్‌సింగ్‌రాథోడ్ టిఆర్ఎస్,పార్టీల నాయకుల కన్న,బిజెపిలో ఉన్న నాయకులను అధికంగా నమ్మినట్లు అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. ప్రస్తుతం గోషామహల్ నియోజకవర్గంగా మూడు నెలల క్రితం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా కొనసాగిన ప్రేమ్‌సింగ్ రాథోడ్‌ను తప్పించి, గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా నందకిషోర్ బిలాల్‌కు భాద్యతలు అప్పగించారు. భాద్యతలు చేపట్టిన నంద కిషోర్‌వ్యాస్‌పై ఏకంగా పి.సంతోష్‌గుప్త ఆధ్వర్యంలో మాజీ శాసన సభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్, మాజీ కార్పొరేటర్లు పరమేశ్వరి సింగ్, పి.మమత సంతోష్‌గుప్త, ముఖేష్‌సింగ్,రామచంద్రరాజు,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్,పి.సంతోష్‌గుప్త, ఉద్యమకారులు శంకర్‌లాల్‌యాదవ్,బెజ్జిని శ్రీనివాస్,రమేష్‌గుప్త తదితరులు ఏకంగా నగరంలోని ఓ హోటల్‌లో నంద్‌కిషోర్‌వ్యాస్‌కు వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారు. ఆల్పహార విందు చేశారు. ఇన్‌చార్జ్‌గా ఉన్నప్పటికి ఈ సారి గోషామహల్ నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ నుంచి టిక్కెట్ ఆశిస్తున్న మాజీశాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్, బిఆర్ఎస్ నాయకులు పి.సంతోష్‌గుప్త, ఆర్వీమహేందర్ కుమార్, ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, గద్దం శ్రీనివాస్‌యాదవ్, గద్దం ఆశీష్‌కుమార్ యాదవ్, మహిళా నాయకురాల నుంచి మాజీ కార్పొరేటర్లు పి.మమత సంతోష్‌గుప్త, పరమేశ్వరిసింగ్, శాంతిదేవి అసెంబ్లీ అభ్యర్ధి టిక్కెట్ ఆశిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏమి జరుగుతుందో వెచ్చి చూడాల్సిందే.



మణికొండ మున్సి పాలిటీలోని 14.వ,వార్డులో మొక్కలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ యాలాల లావణ్య.

## ఇళ్ల ముందు మొక్కలు నాటి కాపాడుకోవాలి

నార్సింగి, జులై 8 ప్రభాతవార్త : ప్రజలంతా తమ ఇళ్ల ముందు మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలని మణికొండ మున్సిపల్ 14.వ,వార్డు కౌన్సిలర్ యాలాల లావణ్య నరేష్ పేర్కొన్నారు. శనివారం మణికొండలోని 14.వ,వార్డులో హారితహారంలో భాగంగా మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎంతో దూరదృష్టితో వందల కోట్లను వెచ్చించి హారితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఎక్కడ మొక్కలు, అడవులు అధికంగా ఉంటాయో అక్కడే వర్షాలు అధికంగా కురిసి, జలాశయాలు నిండుతాయని, పంటలు పుష్కలం గా పండుతాయన్నారు. వాతావరణంలోకి మనుషులు ఇతర ప్రాణులు వదిలే కార్బన్‌డైఆక్సైడ్‌ను పీల్చుకొని ప్రాణ వాయువును వదిలే మొక్కలను ప్రతీ ఒక్కరూ నాటాలని సూచించారు. వాతావరణ కాలుష్యంను తగ్గించే మొక్కలను ప్రతీ ఒక్కరూ తమ బిడ్డల పేర్లు పెట్టుకొని పెంచాలన్నారు. పాతిక సంవత్సరాలు పెంచి పెద్ద చేసిన సంతాని మనలను వదిలి వెళ్లవచ్చుగాని, నాలుగేళ్ల పెంచుకున్న మొక్కలు మాత్రం మనం ఉన్నంత వరకు మనతోనే ఉంటాయని, మన ప్రాణాలు నిలిపి ఉండేలా ఆక్సీజన్‌ను అందిస్తాయని లావణ్య పేర్కొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుతాం

**బిఆర్‌టియు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య**

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త : హైదరాబాద్ మహా నగరంలోని ఆటో కార్మికుల సమసనయల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుతామని బిఆర్‌టియు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఆటో మోటార్ రవాణా కార్మికుల సమస్యల పరిష్కారంపై జాయింట్ యాక్షన్ కమిటీ జెఎసిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మా డిమాండ్ల పరిష్కారానికి మాతో కలిసి వచ్చే పార్టీలకే మేము ఎన్నికల్లో మద్దతునిస్తామని స్పష్టం చేశారు. లక్షలాది మంది నిరుద్యోగులు, యువకులు ఆటో మోటార్ ఫీల్డులో ఉపాధి పొందుతున్నారని, వీరందరి హక్కులను సర్కార్లు కాలరాస్తున్నాయనాననరు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో ఆటో మీటర్ల చార్జీలు పెంచాలని, అరుహాలైన రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఇన్సూరెన్స్‌ల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లో కమిటీలు వేసి ఉద్యమం ఎలా చేస్తే మా ఇబ్బందులు దూరం అవుతాయో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆటో కార్మికుల సంక్షేమం అంశం ఎవరు మానిఫెస్టోలో పెడుతారో వారికే మా మద్దతుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం, ఐఎఫ్‌టియు, ఐఎన్‌టియుసి ప్రతినిధులు కిరణ్, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

సైఫాబాద్, జులై 8 ప్రభాతవార్త: కోట్లాది మంది భారతీయుల రక్షణ కోసం దేశసరిహద్దుల్లో రాత్రి భవళ్ళు కాపలా కాసిన మాజీ సైనికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎ.రంగయ్యగౌడ్ విజ్ఞప్తి చేశారు ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర శివారులోని జవహర్‌నగర్‌లో ఉన్న వేల ఎకరాల భూమిలో నగరంలో నివసిస్తున్న 35 వేల మాజీ సైనిక కుటుంబాలకు 250 గజాల చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.



కుక్క కరిచిన చిన్నారితో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

## కుక్కల దాడికి గురైన చిన్నారులను పరామర్శించిన కార్పొరేటర్

నాచారం, జులై 8 ప్రభాతవార్త: నాచారంలో రెండు రోజుల్లో ముగ్గురిని చిన్నారులపై దాడి చేసిన సంఘటనలో కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ స్పందించారు. దాడి చేసిన కుక్కల పట్టించి వాటిని బండి ద్వార పంపించారు. అనంతరం బాదిత పిల్లల ఇంటికి వెళ్లి వారితో యోగ క్షేమాలను తెలుసుకొని తల్లితండ్రులతో మాట్లాడారు. కుక్కలు ఎక్కువగా ఉన్న కాలనీల్లో నుంచి వాటిని పట్టించి పంపిస్తామని కార్పొరేటర్ చెప్పారు. కాగా కుక్కల ధాడిలో తన్విక్, రూవిన్, మరో పాప గాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టబుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, సాయిజన్ శేఖర్, యాదగిరి, కురపాక అంజన్న తధితరులు పాల్గొన్నారు.

**నేటి పోటీ ప్రపంచంలో విధ్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి..** విధ్యార్థులు నేటి ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని నాచారం కోర్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. నాచారం ప్రధాన రోడ్డులో ఉన్న విద్యా భారతి హై స్కూల్‌లో విధ్యార్ధి ప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవ (ఇన్వెస్టిచర్ సెర్మనీ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ హాజరై కొత్తగా ఎన్నికైన విధ్యార్థులను అభినందించి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, స్కూల్ కరస్పాండెంట్ బాల వీరారెడ్డి, పీఈటి వెంకట్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

చార్మినార్,జులై 8 ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని దూద్‌బౌలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డి.ఆనంద్ గుప్త అన్నారు.దూద్‌బౌలిలోని ఆర్యవైశ్య భవనంలో శనివారం కామినేని ఆసుపత్రి సహకారంతో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు.బి.పి.షుగర్,ఈసిజితో పాటు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామినేని ఆసుపత్రి డాక్టర్.మానస, కోఆర్డినేటర్ నవీన్,అరుణ్‌కుమార్,మార్కెటింగ్ మేనేజర్ అనురాగ్,బిజెపి నాయకులు వెంకటాచలం.నిరంజన్ కుమార్,రజనీ గుప్తా,కృష్ణవేణి, పద్మజ, బి.సంతోష్, నర్సింగరావు,లక్ష్మణ్,సుధాకర్,శివకుమార్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా ఆఖరి శ్వాస వరకు పరితపించిన వ్యక్తి వైఎస్ఆర్

**రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన చాణక్యుడు వైఎస్ఆర్ : సత్యం శ్రీరంగం**



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సత్యంశ్రీరంగం

మూసాపేట, జులై 8, ప్రభాతవార్త : పేదల సంక్షేమమే లక్ష్యంగా తన ఆఖరి శ్వాస వరకు పరితపించిన జన హృదయనేత వైఎస్సార్ అని పిసీసీ సభ్యులు డా.సత్యంశ్రీరంగం పేర్కొన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి డివిజన్ టెంపుల్ బస్‌స్టాప్ వద్ద వైఎస్ఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన నూతన విగ్రహానికి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నాయకులు, యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరై పలు వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి సభ్యులు టిపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యంశ్రీరంగం పాల్గొని వైఎస్ఆర్ విగ్రమానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ప్రత్యేక గుర్తింపు పొందిన జనహృదయ నేత డా.వైఎస్ఆర్ అని పేర్కొన్నారు. మునిగిపోతున్న కాంగ్రెస్ నావను ఒంటి చేత్తో దరికి చేర్చిన రథసారథి, రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన చాణక్యుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఆయన పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుని ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టా రని, నిరుపేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, పేద విద్యా ర్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, రైతులకు రుణమాఫీ, 108, 104, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థా నాన్ని దక్కించుకున్నారని అన్నా రు. ఈ కార్యక్రమం లో పుష్పారెడ్డి, జ్యోతి, నాగి రెడ్డి, విట్టల్‌రెడ్డి, వేణు, మధు గౌడ్, రంగారావు, మోయిజ్, బాల నర్సింహా, యుగంధర్‌రెడ్డి, అరవిం ద్‌రెడ్డి, ప్రసన్నకుమార్, జావీద్‌అలీ, ఎండి మొయినుద్దీన్ పాల్గొన్నారు.



ఎలివేషన్ లైట్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

# మహానగరాల సరసన సిద్దిపేట

## మంత్రి హరీష్‌రావు చొరవతో నయా విద్యుత్ వెలుగులు

### సుడా చైర్మన్,మాజీ మున్సిపల్ చైర్మన్

**సిద్దిపేట రూరల్, జూలై 8, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణాన్ని మహా నగరాలకు ఏ మాత్రం తీసి పోకుండా మంత్రి హరీష్‌రావు సుందరీకరిస్తున్నారని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సులు అన్నారు. సుడా నిధులతో సిద్దిపేట పట్టణంలోని మెదక్, కరీంనగర్ రోడ్డులలో ఏర్పాటు చేయనున్న ఎలివేషన్ లైట్ల పనులను మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. హైదారాబాద్, ముంబాయి వంటి నగరాల్లో మాత్రమే కనబడే ఫుట్‌పాత్ ఎలివేషన్ లైట్లను సిద్దిపేటలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మెదక్ రోడ్డులో లైట్ల ఏర్పాటు కోసం రూ.50 లక్షలు, కరీంనగర్ రోడ్డులో రూ. కోటి సుడా నిధుల నుంచి వెచ్చించడం జరుగుతుందన్నారు. సుందరి కరణ పనులను నెల రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. సుందరీకరణ కోసం సుడా నిధులు కేటాయించిన సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, పాలకవర్గానికి మున్సిపల్ పాలకవర్గం, అయా వార్డుల కౌన్సిలర్లు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మ న్ జంగిటి కనకరాజు, ఇఇ వీరప్రతాప్, కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మీ, సాయన్నగారి సుందర్, సతీష్, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, బిఆర్‌ఎస్ నాయకులు సాకి అనంద్, కాటం రఘురామ్, అడ్డగట్ల శేఖర్, మోయిజ్, అడ్డగట్టి అంజి, రంగధాంపల్లి కనకయ్య, శ్రీహరి, వార్డు అధ్యక్షులు జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్లాపూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



బోనాల ఉత్సవాలలో బోనం ఎత్తుకున్న రోజాశర్మ

**చిన్నకోడూరు, జూలై 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చంద్లాపూర్‌లో శనివారం శాలివాహన సంఘం అధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ కుమ్మర్లతో కలిసి బోనం ఎత్తుకున్నారు. డప్పు,చప్పుళ్లతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ శాలివాహన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**బెజ్జంకి, జూలై 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాగిళ్లాపూర్ గ్రామానికి చెందిన మేడి అంజయ్య, గుగ్గిళ్ల గ్రామానికి చెందిన బొల్లం నరేష్‌గౌడ్, పాపన్నపల్లి గ్రామానికి చెందిన ఎస్క నర్సింగరావు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా శనివారం మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అయన వెంట సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి మల్లేశంగౌడ్, మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, జాగిరి రమేష్‌గౌడ్, అల్లాడి రఘు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

### -ఎంపీటీసీ విఠల్‌రెడ్డి



విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీటీసీ విఠల్‌రెడ్డి

**అల్లాదుర్గం, జూలై8 ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్ గ్రామంలో నెలకొన్ని విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గడిపెద్దాపూర్ ఎంపీటీసీ విఠల్‌రెడ్డి అల్లాదుర్గం సబ్ స్టేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మండల సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతి నెలా విద్యుత్ బిల్లుల వసూళ్లపై చూపించే శ్రద్ధ విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ఎందుకు చూపడం లేదంటూ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. మండలంలో ఎక్కడా లేని సమస్యలు గడిపెద్దాపూర్‌లోనే ఎందుకు ఏర్పడుతున్నాయని ప్రశ్నించారు. గ్రామంలోని ఇనుప స్తంభాలు తొలగించాలని సర్వసభ్య సమావేశంలో చర్చించినా ఇప్పటి వరకు వాటిని తొలగించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారు నిర్లక్ష్యం వల్లే గ్రామంలోని ప్రతి వీధిలో విద్యుత్ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని యెడల స్థానిక ప్రజలతో భారీ ఎత్తున అల్లాదుర్గం సబ్ స్టేషన్‌ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న విద్యా సంస్థల బంద్

### ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్

**మెదక్ మున్సిపాలిటీ, జూలై8 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, కార్పోరేట్ విద్యా సంస్థల్లో అక్రమ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11వ తేదీన బంద్‌కు పిలుపు నివ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్ తెలిపారు. శనివారం మెదక్ పట్టణంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11వ తేదీన నిర్వహించే బంద్‌కు సహకరించాలని పాఠశాలలు, కళాశాలల ప్రన్సిపాళ్లను ఆయన కోరారు.

### ఓయో నుంచి హోటళ్లు

గ్లోబల్ హాస్పిటాలిటీ టెక్నాలజీ కంపెనీ ఓయోడిసెంబర్ నాటికి యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లో భాగంగా తన చెయిన్‌లో వెయ్యికిపైగా హోటళ్లను చేర్చనున్నట్లు ప్రకటించింది. దేశమంతటా హోటళ్లను నిర్వహిస్తున్న యొదటి తరం హోటళ్ల యజమానులను చేర్చుకోవాలని కోరుకుంటోంది.కొత్త మార్కెట్లలో విస్తరణను సులభతరం చేయడానికి ఓయో ఇలాంటి వారికి రూ.10కోట్ల సహాయాన్నిఅందించింది.

# ఆలయ పునర్ నిర్మాణానికి భూమి విరాళం

**హుస్నాబాద్,జూలై08,ప్రభాతవార్త** హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో గల శ్రీ మహా లింగేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి శనివారం రోజున అదే గ్రామానికి చెందిన పోగుల సంతోష శ్రీనివాస్‌లు రూ 1లక్ష 1వేయి 116 రూపాయల భూరీ విరాళం అందించినట్లు ఆ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా భూరీ విరాళం అందించిన సంతోష్‌శ్రీనివాస్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ గురువారెడ్డి,అలుమల్ల రాంరెడ్డి, మల్లారెడ్డి, వెల్దండి రాజేంద్ర ప్రసాద్,బొమ్మగాని జగన్నాదం,సత్యం, వెంకట నారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు పాఠశాలకు చేయూతగా ఉండాలి

### ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్



ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

**అక్కన్నపేట,జూలై08,ప్రభాతవార్త** పూర్వ విద్యార్థులు పాఠశాలకు చేయుతగా ఉండాలని ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్ అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92లో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి హాజరై మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ,ఎక్కడో పెరిగి ఒక్క పాఠశాలలో చదు వుకున్న విద్యార్థులు 30ఏండ్ల తర్వాత మలీ్ల కలుసుకోవడం గొప్ప విషయ మన్నారు. కలుసుకున్న విద్యార్థులు అదే స్ఫూర్తితో కొనసాగుతూ పాఠశాలకు చేదుడుగా ఉం డడం తో పాటు ఒకరికొకరు కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు.

# మహా నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

### టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి



వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**హుస్నాబాద్,జూలై08,ప్రభాతవార్త** మహా నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి అన్నారు.శనివారం రోజున పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన 74వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పి ంచారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో ...** మండలంలోని గండిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్బంగా ఆయన చేతుల మీదగా ప్రారంభించబడ్డ గండిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం మాట్లాడుతూ మెట్టప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన ప్రాజెక్టును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ ప్రాజెక్టు తర్వాత ప్రారంభించిన కొండపోచమ్మ,రంగనాయక్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే వైఎస్‌ఆర్‌కు,కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతోనే ప్రాజెక్టు పూర్తి చేయలేరని ఆరోపించారు.వెంటనే ఈ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు

**నర్సాపూర్, జులై 8.ప్రభాతవార్త:** తెలంగాణాలోని జర్నలిస్ట్‌ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి టి. హరీష్‌రావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోపని చేస్తున్న విలేకరులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి టి. హరీష్‌రావు హాజరు కాగాఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్స న్ సునీతారెడ్డి, రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా గ్రాంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా అడిషనల్ కల్టెర్ రమేశ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్‌లు హాజరయ్యారు.ఈ సందర్బంగా నర్సాపూర్ శివ్వంపేట మండలాలకు చెందిన విలేకరులు 49 మందికి ఇండ్ల స్థలాల పట్టాలను మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో జర్నలిస్ట్‌ల సంక్షేమానికి నిధులు కేటాయించిన ఘనత సిఎం కెసిఆర్ దేనన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా జర్న లిస్ట్‌ల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్‌ఎస్ ప్రభుత్వమే నన్నారు. తెలంగాణాలోని జర్నలిస్ట్‌లందరికి సొంత ఇంటి కల నెరవేర్చాలన్నా ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఇండ్ల స్థలాలను పంపిణీ చేస్తుందన్నారు. కాగా మెదక్ జిల్లాలోనే అత్యధికంగా జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేశామని ఆయన గుర్తు చేశారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు ప్రజానీకానికి తెలియజేయవల్సిన అవసరం జర్నలిస్ట్‌ల పైనే ఉందన్నారు. బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుల బోగ చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షు లు పంబళ్ళ బిక్షపతి,, నాయకులు హబీబ్‌ఖాన్, నాగేశ్, కృపాచారి, ఆంజనే యులుగౌడ్ పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

**హత్నూర జులై 8,ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్ళీ ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం హత్నూరలో జరిగింది. స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం హత్నూర గ్రామానికి చెందిన గుడాల భానుచందర్(37) గ్రామ సమీపంలోని నడిమి చెరువు సమీపంలోన తన పోలం పనుల నిమిత్తం వెళ్ళాడని, పోలం పనుల అనంతరం సమీపంలోని నడిమి చెరువులో చేపలు పట్టడానికి వెళుతున్నానని కుటుంబీకులకు చెప్పి,ట్రాక్టర్‌పై వెళ్ళాడని, ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో తీవ్రగాయలైన భానుచందర్ అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ లక్ష్మారెడ్డి అన్నారు. మృతునికి భార్య మహేశ్వరీ,ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉందని అన్నారు.మృతుని భార్య మహేశ్వరి పిర్యాదు మేరకు కెసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తూన్నామని హత్నూర ఎస్ఐ లాక్ష్మారెడ్డి తెలిపారు.

## కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మె

**హత్నూర జులై 8,ప్రభాతవార్త:** తమ సమస్యలు పరిష్కారించాలంటూ గ్రామపంచాయతీ కార్మీకులు,కారోబార్లు చేపట్టిన సమ్మె శనివారం మూడవ రోజుకు చేరింది. హత్నూర మండలంలోని వివిద గ్రామాపంచాయతీలకు చెందిన పారిశుధ్య కార్మీకులు, కారోబార్లు హత్నూర మండల ప్రజాపరిషత్తు కార్యలయం ముందు సమ్మె చేస్తూన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హమీలను ఆమలు చేయాలని, గతంలో తాము ఇచ్చిన డిమాండ్లను నేరవేర్చాలని వారు డిమాండ్ చేస్తూన్నారు. వీరి సమ్మేకు సిఐటియు నాయకులు మద్దతు ప్రకటిస్తున్నారు.

## ఘనంగా వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు

**గజ్వేల్, జులై 8 (ప్రభాతవార్త):** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు శనివారం ప్రజ్ఞాపూర్‌లో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, కుకునూర్‌పల్లి మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, యువజన అధ్యక్షుడు హనుమాండ్ల నాగరాజునేత, మండల అధ్యక్షుడు ఏర్ల రాజశేఖర్‌రెడ్డి, నాయిని తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నె కృపానందం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అక్కారం యాదగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి టిల్లురెడ్డి, దేవులపల్లి ఆంజనేయులుయాదవ్, జహంగీర్, క్యాసారం బాబా, కాళ్ళ సాయి, కొత్తపేట కరుణాకర్‌రెడ్డి, శివులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

## సాంబశివరావు అరెస్టును నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

**మెదక్ మున్సిపాలిటీ, జూలై8 ప్రభాతవార్త:** సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అరెస్టును నిరసిస్తూ శనివారం మెదక్ పట్టనంలోని రాందాస్ చౌరస్తా వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మెదక్ జిల్లా కార్యదర్శి టిఎం. ఖాలెక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ మెదక్‌లో జరిగిన నిరసన కార్యక్రమం సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు విజయలక్ష్మీ, కొల్చారం కార్యదర్శి కొత్త శేఖర్, కొడిపల్లి దుర్గాగౌడ్, శివ్వంపేట కిషన్, సీపీఐ కౌన్సిల్ సభ్యులు, జిల్లా నాయకులు, మహిళా సమాఖ్య నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొల్చారం, జూలై8 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన వడ్డెర శేఖర్ అనారోగ్యతో భాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి బాధిత కుటుంబానికి 6 వేల రూపాలయ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు దయాకర్‌గౌడ్, ఐటీ సెల్ కన్వీనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

అనారోగ్యతో భాధపడుతూ మృతి మృతి చెందిన వడ్డెర శేఖర్ కుటుంబానికి టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగసాని మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, అక్రమ్ తదితరులు ఉన్నారు.

## మూడవ రోజుకు చేరుకున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

**కొల్చారం, జూలై8 ప్రభాతవార్త:** వేతనాలు పెంచాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. మండల కేంద్రమైన కొల్చారంలోని బస్టాండ్ ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తది కర్రె హరి, జయ, బాలు, కృష్ణ, దాసు, చింత శ్రీమరి, ప్రభాకర్, కరుణాకర్, దుర్గయ్య, మల్లేశం, పోతగాళ్ల నర్సింలు, ఎల్లయ్య, నాగరాజు, రాములు తదితరులు ఉన్నారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి : ఎక్సైజ్ ఎస్ఐ

**చిన్నశంకరంపేట, జూలై8, పభాతవార్త:** గ్రామలలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని రామాయంపేట ఎక్సైజ్ ఎస్ఐ విజయ సిద్దార్థ అన్నారు. శుక్రవారం మండల పరిధి అంబాజీపేటలో గౌడ సంఘం ఆద్వర్యంలో ఈత మెక్కలను నాటారు. నాటి మొక్కలను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబల్ దుర్గారెడ్డి, స్వామి, వెంకటేష్, రాకేష్, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



నర్సింలు మృతదేహనికి నివాళ్ళు అర్పిస్తున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**చిన్నశంకరంపేట, జూలై8, పభాతవార్త:** మండల పరిధి ధర్పల్లి గ్రామానికి చెందిన నర్సింలు శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు రమణలు బాదిత కుటుంబసభ్యులను పరామర్శించి, నర్సింలు మృతదేహనికి నివాళ్ళు అర్పించారు. అంత్యక్రియల కోసం కుటుంబానికి ఆర్థిక సహయాన్ని అందించారు. పార్టీ సీనీయర్ నాయకులు అంజాగౌడ్, మల్లెషం, మండల యూత్ అధ్యక్షులు ఉదయ్, వెంకట్‌గౌడ్, వెంకటేశం, రమేష్, పద్మారావు తదితరులున్నారు.

## రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

**రామాయంపేట,జూలై8,పభాతవార్త:** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ చేస్తున్న రిలె నిరహర దీక్షలు 104వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ రామాయంపేట పట్టణ ప్రజలు కోరిక అయిన రెవెన్యూ డివిజన్‌ను నేరవేర్చాల్సిన భాద్యత స్థానిక నాయకులపైనే ఉన్నదన్నారు. స్థానిక నాయకులు ఈ విషయం పై స్పందించకుంటే రాబోయే రోజులలో రెవెన్యూ డివిజన్ ఆవశ్యకతను ప్రజలకు తెలియచేసి, ప్రజల ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచే దిశగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పాల్గోన్నారు.

# ప్రయాణికులకు ఆర్టీసి మెరుగైన సేవలు

### -జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ రజనీ కృష్ణ

**జహీరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** జహీరాబాద్ పరిసర ప్రాంత ప్రయాణీకులకు జహీరాబాద్ ఆర్‌టిసి అధికారులు శుభవార్తను ప్రకటించారు. జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ రజనీ కృష్ణ కథనం ప్రకారం... టిఎస్ ఆర్టీసి ప్రవేశ పెట్టిన టి9 (60) రోజు వారి 100 రూపాయల టికెట్టును తీసుకున్న ప్రయాణీకులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పల్లె వెలుగు బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశాన్ని కల్పించామని, ప్రయాణీకుల వినతి మేరకు టికెట్టు ధరను ఏమాత్రం పెంచకుండా 100 రూపాయల చార్జితోనే 60 కిలో మీటర్ల దూరాన్ని ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రయాణించే అవకాశాన్ని 12 సంవత్సరాలు నిండిన మహిళలు, 60 సంవత్సరాలు దాటిన పురుషులకు 60 కిలోమీటర్ల దూరాన్ని 120 నుంచి 140 రూపాయలకు బదులుగా 100 రూపాయల ప్రయాణ చార్జీలతో రాను పోను 40 రూపాయల రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రయాణీకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రజనీ కృష్ణ వివరించారు.

## డిసిసిబి డైరెక్టర్‌గా కిషన్ పవార్

**జహీరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్‌గా జహీరాబాద్‌కు చెందిన ఇప్పపల్లి మాజీ సొసైటీ చైర్మన్ కషన్ పవార్‌ను నియమిస్తూ శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఉత్తర్వులు అందచేశారు. గతంలో ఇప్పపల్లి సొసైటీ చైర్మన్‌గా ఉన్న విధులు నిర్వహించిన సమయంలో డిసిసిబి డైరెక్టర్‌గా ఎన్నిక కాగా సొసైటీ చైర్మన్‌పై డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని పెట్టి పదవి నుంచి దింపేశారు. తిరిగి ప్రభుత్వం డిసిసిబి డైరెక్టర్‌గా కిషన్ పవార్‌కు అవకాశం కల్పిస్తూ నియామక ఉత్వర్వులు అందచేశారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిక్కు దేవేందర్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మొగుడంపల్లి జడ్పీటిసి సభ్యులు అరుణ విజయ్‌మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ పవార్‌ను సన్మానించిన టీ బేస్ నాయకులు

**జహీరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్‌గా నియామకమైన కిషన్‌రావు పవార్‌ను బంజారా నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని బంజార భవన్‌లో శనివారం నాయకులు కిషన్ రావు పవాన్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టి బేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరామ్ రాథోడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌవాన్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుకారం చౌవాన్, ప్రధాన కార్యదర్శి హన్మంతు పవార్, గౌరవ అధ్యక్షులు హీరు రాథోడ్, శ్రీ సేవాలాల్ బంజార సొసైటీ అధ్యక్షులు మోతిరామ్ రాథోడ్, టిబేస్ నాయకులు కిషన్ పవార్, వేణు కుమార్ రాథోడ్, సిఆర్‌పి లాల్‌సింగ్, సర్వేయర్ సక్రు, కానిస్టేబుల్ రమేష్ పవార్, బంజారా యువనాయకులు సంజయ్ పవార్, మధు చౌవాన్ తదితరులు పాల్గొన్నారు.



దళితులతో మాట్లాడుతున్న కెవిపిఎస్ సంఘం నాయకులు

## దళితులపై వివక్షత చూపిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి : సురేష్

**జగదేవ్‌పూర్, జులై 8 (ప్రభాతవార్త):** దళితులపై సామాజిక న్యాయం పాటించక వివక్షత చూపుతున్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా దళితులపై బిసి ఇతర కులాల వారు వివక్షత చూపిస్తున్న విషయం తెలుసుకున్న కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సురేష్ శనివారం గ్రామంలోని దళితుల కుటుంబాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల గ్రామంలో కొంత మంది ఆదిపత్య కులాల వారు దేవాలయాల్లోకి దళితులకు ప్రవేశం లేదని, అదేవిధంగా క్షవరాలు షాపులో కాకుండా దళితులకు చెట్టు కిందనే చేయాలనే వివక్షతను చూపిస్తున్నారని అలాంటి వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అరెస్ట్ చేసి దళితులకు గ్రామాల్లో రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కెలి బాలకిషన్, జిల్లా కార్యదర్శి కర్రోళ్ళ నవీన్, ఉపాధ్యక్షుడు మరాటి కృష్ణమూర్తి, గ్రామస్తులు రాజు, నర్సింలు, ఉప్పలయ్య, శేఖర్, శ్రీకాంత్, రామాంజులు పాల్గొన్నారు.

## పేదలకు భరోసా ఇస్తున్న సిఎం సహాయనిధి



సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

**మర్కుక్, జులై 8 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు ఆపదలో భరోసా ఇస్తుందని మర్కుక్ మండల పరిషత్ అధ్యక్షుడు పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కుమార్‌కు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.40వేల చెక్కును వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు వైద్యం కోసం పెట్టే ఖర్చులో కొంత సిఎం సహాయనిధి ద్వారా అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు మర్కుక్ మండల ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రోళ్ళ నర్సింలు, యాదగిరి, శ్రీగిరిపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు




వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**ములుగు, జులై 8 (ప్రభాతవార్త):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్‌ఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం ములుగు మండలం క్షీరసాగర్, వంటిమామిడి మార్కెట్ యార్డు వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త, నర్సాపూర్ సర్పంచ్ మల్లేష్‌యాదవ్, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌గౌడ్, వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాలమ్మతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ ఎడ్ల పోచయ్య, అర్జున్, బాల్‌నర్సింలు, మహేందర్, భాస్కర్, స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పిఆర్‌సిని వెంటనే అమలుచేయాలి



జగదేవ్‌పూర్‌లో సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

**జగదేవ్‌పూర్, జులై 8 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు 11వ పిఆర్‌సి ప్రకారం వేతనాలు అందించాలని కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు కనకవ్వ, ప్రధాన కార్యదర్శి యాదగిరిలు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న తమకు నెలకు రూ.9,500 వేతనం అందిస్తుందని, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజు పెరుగుతుండడంతో ప్రభుత్వం అందించే వేతనం ఏమాత్రం సరిపోవడంలేదని, చాలీచాలని జీతంతో జీవనం కొనసాగిస్తూ అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం రూ.19వేలు అందించాలని, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి బీమా సౌకర్యం కల్పించి పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెలా సబ్బులు, నూనెలు అందించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు మైసయ్య, మల్లేశం, లోకుల నర్సింలు, మల్లయ్య, బాలయ్య పాల్గొన్నారు.

## వైఎస్‌ఆర్ సేవలు చిరస్మరణీయం : సందీప్‌రెడ్డి

**వర్గల్, జులై 8 ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అట్ల సందీప్‌రెడ్డి, మాజీ ఎంపిపి మోహన్, వర్గల్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నాల రాజశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం వర్గల్‌లో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ, నేతలు మహేందర్‌గౌడ్, నందు, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సారెడ్డి, గణేష్‌చారి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్‌ఓసి అందజేస్తున్న ఎంపిపి అధ్యక్షురాలు యాదమ్మ కిష్టయ్య

## ఎల్‌ఓసి అందజేసిన ఎంపిపి అధ్యక్షురాలు

**సదాశివపేట, జులై 8, ప్రభాతవార్త:** మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన శాంతాల్ల సంగమేశ్వర్ అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన చికిత్స కోసం 2లక్షల 50వేల రూపాయల ఎల్‌ఓసిని శనివారం ఎంపిపి అధ్యక్షురాలు తొంట యాదమ్మ కిష్టయ్య, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్‌లు అందచేశారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటోందని ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, నాయకులు చింత సాయినాథ్‌లు పేర్కొన్నారు. ఎల్‌ఓసి అందుకున్న సంగమేశ్వర్ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ఎల్‌ఓసి మంజూరు చేయించిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్‌కు, సహకరించిన నాయకులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు అల్లం లలిత, గ్రామ ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, సర్పంచ్‌లు కోడూరు రాములు, నరేష్ గౌడ్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బేగరి సుధాకర్, మాజీ ఎంపిటిసి సభ్యులు శివకుమార్, సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు చాపల కేరిలో భోనాల పండగ

**సదాశివపేట, జులై 8, ప్రభాతవార్త:** ఈ నెల 8వ తారీఖున పట్టణంలోని చాపల కేరిలో కొలువున్న శ్రీ మహంకాళి మాత అమ్మవారికి భోనాల సమర్పణ పండగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులి మామిడి రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చాపలకేరిలో అమ్మవారి ఆలయం నిర్మించి 27 సంవత్సరాలు గడిచినందున ఆలయంలో 27వ వార్షికోత్సవ ఉత్సవాలను సైతం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి బాధ్యులు తగు చర్యలు తీసుకున్నారన్నారు. ఆలయంలో గత 27 సంవత్సరాలుగా సికింద్రాబాద్‌లోని మహంకాళి అమ్మవారి బోనాల తీసే రోజునే పట్టణంలోని చాపల కేరిలోని ఆమ్మవారి ఆలయంలో బోనాలు, వార్షికోత్సవ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, భోనాల కార్యక్రమానికి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పులిమామిడి రాజు సూచించారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి

**పాపన్నపేట, జులై 8, ప్రభాతవార్త:** పాముకాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో శుక్రవారం రాత్రికి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... పాపన్నపేట గ్రామానికి చెందిన కుమ్మరి గంగయ్య (56) శుక్రవారం రాత్రికి భోజనం ముగించుకుని ఇంట్లో నిద్రకు ఉపక్రమించారు. శనివారం తెల్లవారు జాము కాలుకు ఏదో కాటు వేసినట్లు అనుమానం వచ్చి అటుగా పరిశీలించగా పాము కానవచ్చింది. పాము కాటుకు గురైన గంగయ్యను వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడు గంగయ్యకు భార్య, ఒక కుమారుడు ఉన్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## గౌడ్గామ జన్వాడలో కొనసాగుతున్న సిసి రోడ్డు పనులు

**నాగల్‌గిద్ద, జులై 8, ప్రభాతవార్త:** మండలంలోని గౌడ్గామ జన్వాడ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులు చురుకుగా కొనసాగుతుండటంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సౌకర్యం లేక ఇన్నాళ్ల పడరాని పాట్లు పడ్డామని, ప్రయాణించేందుకు నానా తిప్పలు పడాల్సి వచ్చిందని, రోడ్డు పనులు పూర్తయితే సునాయాసంగా ప్రయాణించే అవకాశాలు వస్తాయని గ్రామస్థులు సంబర పడుతున్నారు. గ్రామంలో కొనసాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు సిద్దు పాటిల్ పరిశీలించారు.

## రాష్ట్ర స్థాయిలో నిఖితకు రెండో ర్యాంకు

**నాగల్‌గిద్ద, జులై 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోర్గి మాడల్ కళాశాల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నిఖిత (బైపిసి) రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన పరీక్షల్లో నిఖిత 440 మార్కులకు గాను 430 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించి కళాశాల పేరును రాష్ట్ర స్థాయిలోకి తీసుకుపోయిన విద్యార్థి నిఖితను కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌తో పాటు కళాశాల ఆధ్యాపకులు, సిబ్బంది, నిఖిత గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## జ జల హనుమాన్ ఆలయంలో పూజలు, అన్నదానం


జలాంజనేయ స్వామికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**నర్సాపూర్ రూరల్, జులై 8.ప్రభాతవార్త:**
నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోశనివారం పురస్కరించుకొనిశ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాభిషేకం,పంచామృతాభిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి విరాళం

**చౌడపూర్ జులై8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి 25వేల రూపాయల విరాళాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మంది పాల్ వెంకట్ అందించారు.అనంతరం సాయిచంద్ భార్య రజిని కి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్,రవి ,వెంకట్,నీల్య నాయక్,బద్రీ నాయక్, అశోక్ గాంగ్య,పరిగి అశోక్,మొగులయ్య,మహేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## సద్బావన టౌన్‌షిప్ సమస్యలను పరిష్కరిస్తా

**ఘట్‌కేసర్ రూరల్, జులై 8, ప్రభాతవార్త:**
ఎన్నో యేండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను అతి తొంద రలోనే పరిష్కరిస్తానని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని సద్బావన టౌన్‌షిప్ ను శనివారం మంత్రి మల్లారెడ్డి సందర్శించారు. ఈ సందర్బంగా కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసు కున్నారు. ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి బ్రోచర్‌లో ఇచ్చిన హామీ మేరకు వసతులు కల్పించలేదని అన్నారు. ఇక్కడ నివాసం ఉంటున్న వారికి కనీస వసతులు కరువయ్యారని ఈ విషయమై పలుమార్లు ఇటు మున్సిపల్ అటు ప్రభుత్వ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన స్పందన కరువయ్యిందని మంత్రికి వివరించారు.

## తహసీల్దార్ కార్యాలయంలో పనితీరు అస్తవ్యస్తం

**సిబ్బంది కొరత, ఉన్నతాధికారులకు అదనపు బాధ్యతలు.. ఇబ్బందుల్లో ప్రజలు**

**హత్నూర జులై 8,ప్రభాతవార్త:** హత్నూరలో రెవెన్యూ కార్యాలయం నిర్వాహణ అస్తవ్యస్తంగా మారింది. సంగారెడ్డి రెవెన్యూ డివిజన్‌లోనే పెద్ద మండలంగా పేరున్న కార్యలయంలో అధికారులులేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 38 గ్రామపంచాయతీలు, 33రెవెన్యూ గ్రామాలు, సుమారు 60వేల జనాబ కలిగిన తహసిల్దార్ కార్యలయంలో సిబ్బంది కొరత తీవ్రగా ఉంది. ఇద్దరు ఆర్‌లు ఉండాల్సి ఉండగా ఒక్కరే ఉన్నారు. అతన్ని ప్రస్తుతం డబుల్ బెడ్‌రూమ్‌ల దరఖాస్తుల విచారణ నిమిత్తం విధులకు పంపారు. డిప్యూటి తహసిల్దార్‌ను సంగారెడ్డికి డిప్టేషన్‌పై పంపారు. తహసిల్దార్ పద్మావతిని జిఓ 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తుల పరిశీలన కొరకు పంపారు. ఆవి పూర్తి అయ్యేవరకి కనీసం నెల రోజులు పట్టవచ్చునని అధికారులు పెర్కోంటున్నారు. ప్రతి రోజు తమ అవసరాల నిమిత్తం కార్యలయానికి వచ్చే ప్రజలకు అధికారులు లేరనే సమాధానం లబిస్తోంది. కుల, ఆదాయ, నివాస ధృవపత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి ఇతర దరఖాస్తూలు పెండింగ్‌లు పడిపోయాయని వివిద గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.కార్యలయంలో



తహసిల్దార్ కార్యాలయం

ఉండాల్సినంతా మంది అధికారులు లేక ఓవైపు ఇబ్బంది పడుతుండగా, ఉన్న అధికారులను ఇతర విధులకు పంపిస్తే తమ సమస్యలు ఎవరు పరిష్కారిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రిజిస్ట్రేషన్లు చేయడానికి మాత్రం ఒక డిప్యూటి తహసిల్దార్‌ను నియమించారని స్థానికులు తెలిపారు.


జంగం అత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

## జంగం మహేశ్వరులకు సిఎం ప్రాధాన్యత

**టిఎస్ ఎఫ్‌డిసి చైర్మన్ : ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్ టౌన్, జులై 8, ప్రభాతవార్త :** రాష్ట్ర అవిర్భావం తర్వాత అధ్యాత్మికతకు పెద్ద పీట వేసిన కెసిఆర్ అ దిశగా అనేక అలయాలను అభివృద్ధి చేశారని టిఎస్ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన జంగమ సమాజ అత్మీయ సమ్మేళనంలో అయన పాల్గొని మాట్లాడారు. దూప దీప నైవేద్య పథకంతో గ్రామీణ ప్రాంత అర్చకులకు వేతన సదుపాయం కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో త్వరలో గజ్వేల్ జంగమ సమాజానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంజి రాజమౌళిగుప్తా, ఎఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు శివప్రసాద్, నాయకులు శివకుమార్, జంగం నాగరాజు, గజ్వేల్ జంగం సమాజ గౌరవాధ్యక్షులు మఠం శివకుమార్, అధ్యక్షులు జంగం వీరభద్రయ్య, ప్రధాన కార్యదర్శి మఠం నీవన్‌కుమార్, నాయకులు విభూతి చంద్రం, పుల్లూరి శివ శంకర్, విభూతి సంతోష్, మఠం వీరభద్రయ్య, మహిళా నాయకులు రేఖ, దేవి, విభూతి బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలి

**సర్పంచ్ ఐలయ్య యాదవ్**

**బెజ్జంకి, జులై 8, ప్రభాతవార్త :** అరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రేగులపల్లి సర్పంచ్ జెల్ల ఐలయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రేగులపల్లిలో శనివారం బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలన్నారు. ఎవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులకు, మెడికవర్ వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్‌అర్ జయంతి వేడుకలు

**గజ్వేల్ టౌన్, జులై 8, ప్రభాతవార్త :** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పరిధిలోని రాజీవ్ రహదారి పక్కన గల స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాడి జశ్వంత్‌రెడ్డి అధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కొన్యాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్‌అర్ ప్రజల నాయకుడని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం రామరాజ్యంగా పరిపాలించిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా రంజక పరిపాలన కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అజ్గ ్గర్,దేవేందర్ చౌదరి,నాగరాజు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ క్షేత్ర అభివృద్ధికి సహకారం అందిస్తా

**-సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్**


ధ్వజస్తంభంకు పూజలు చేస్తున్న సంతోష వెంకటేష్

**వర్గల్, జులై 8 (ప్రభాతవార్త):** ప్రకృతిని పరిరక్షిస్తున్న గ్రామ దేవతలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరాధ్య దైవంగా నిలుస్తున్నట్లు వర్గల్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎల్కంటి సంతోష వెంకటేష్ పేర్కొన్నారు. మండలంలోని మీనాజిపేట గ్రామంలోని పెద్దమ్మతల్లి దేవాలయం వద్ద రూ.2 లక్షల వ్యయంతో ధ్వజస్తంభం ఏర్పాటు చేయించారు. శనివారం ఆలయ వార్షికోత్సవంలో భాగంగా సంతోష వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల కులదైవమైన శ్రీ పెద్దమ్మతల్లిని ఆరాధిస్తూ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. దీంతో ప్రజల్లో భక్తిభావం, ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామాల్లోని దేవతలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధించడం, ఉత్సవాలు, జాతరలు నిర్వహించడం గ్రామీణ సాంప్రదాయమన్నారు. గ్రామ రక్షకులుగా పొలిమేరల్లో దేవతలు కాపు కాస్తారని ప్రజల నమ్మకమని, తమ కుటుంబాలను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రతి ఏటా సంబరాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని శ్రీ పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సున్నం ఆంజనేయులు, ఎంపిటిసి నీల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కీసర వెంకటేష్, సర్పంచ్ లక్ష్మి సత్యం, ఉపసర్పంచ్ సహదేవ్, సంఘం నేతలు నీల మల్లేష్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, నగేష్ ముదిరాజ్, పెంటయ్య, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాల సర్పంచ్ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

**బొంరాస్‌పేట్,జులై 8ప్రభాతవార్త**

బొంరాస్‌పేట్ ఉమ్మడి మండలంలోని దుదా ్యల గ్రామసర్పంచ్ మహ్మద్ ఖాజాపై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు శనివారం కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. హైద్రా బాద్-బిజాపూర్ జాతీయ రహదారిపై భైఠాయించి ధర్నా,రాస్తారోకోతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు నర్సిములు గౌడ్, రాజేష్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి,వెంకట్రాములుగౌడ్,జయక్రిష్ణ,శేఖర్,కొడంగల్ నయ్యూం తదితరులు మాట్లాడుతు బీఆర్ఎస్ పార్టీలో చేరాలంటూ గతకొంత కాలంగా దుద్యాల సర్పంచ్ మహ్మద్ ఖాజాపై అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒత్తిడి తేవడం జరిగిందని,అంతేగాక ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సైతం పార్టీలో చేరాల ని పలుమార్లు ఆయనపై ఒత్తిడి తెచ్చినా సర్పంచ్ నిరాకరించడం జరిగిం దన్నారు. పార్టీలో చేరనందుకే కక్ష్య సాధింపుతో ఎమ్మెల్యే అకారణంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ మహ్మద్ ఖాజాను సస్పెన్క్‌కు గురిచేశారని ఆరోపించారు. సర్పంచ్‌పై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తి వేయాలని వారు డిమాండ్ చేశారు.

## 'బ్రహ్మణ గర్జన' విజయవంతం చేయాలి

**- బ్రాహ్మణ సమాజం జిల్లా కన్వీనర్ కరణం పురుషోత్తంరావు**

**తాండూరు, యాలాల జులై 8, ప్రభాతవార్త :**
బ్రాహ్మణుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం నిర్వహించే 'బ్రహ్మ గర్జన' సభను విజయవంతం చేయాలని బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రా హ్మణ సమాజం జిల్లా కన్వీనర్ కరణం పురుషోత్తంరావు అన్నారు. ఈ సంద ర్భంగా శనివారం అయన ఓప్రకటనలో మాట్లాడుతూ.. బ్రాహ్మణుల అస్థిత్వాన్ని కాపాడుకునేందకు, బ్రాహ్మణుల కుల ధర్మ రక్షణ, న్యాపరమైన కోర్కెల సాధన, రాజకీయ పురోగమనానికి 'తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య' ఆద్వర్యంలో ఏర్పాటు చేయనున్న 'బ్రహ్మ గర్జన' సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 9న ఆదివారం హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మధ్యా హ్నం 2గంటలకు బ్రహ్మ గర్జన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఈ సభకు వికారాబాద్ జిల్లాలోని తాండూరు, పరిగి, వికారాబాద్, కోడంగల్ నియోజకవర్గాలతో పాటు నవాబ్‌పేట్ నుండి బ్రాహ్మణ ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బ్రాహ్మణసేవా సంఘం సమాఖ్య రాష్ట్ర చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మ ఆద్వర్యంలో లక్షలాది మంది బ్రాహ్మ ణులు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయనున్నట్లు తెలిపారు.

## ఏకలవ్య గ్రామీణ వికాస్‌లో దొంగతనం

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన నిర్వాహకులు**

**తాండూరు, జులై 8, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు మండల పరిధిలోని జినగుర్తి గ్రామ శివారులో కొనసాగుతున్న ఏకలవ్య గ్రామీణ వికాస్ సంస్థలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనపై నిర్వాహకులు ఈనెల 1న కరణ్‌కోట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, గత జూన్ 30న రాత్రి సుమారు 1గంటల సమయంలో ఏకలవ్య సంస్థలో రెండు మైటార్లకు సంబంధించి సుమారు 150 మీటర్ల 3కె.వి విద్యుత్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు సంస్థలో పనిచేస్తున్న అనీల్‌పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## 14న యాలాల మండల సర్వసభ్య సమావేశం

**యాలాల జులై 8,ప్రభాతవార్త :**
ఈ నెల 8వ తేదీన యాలాల మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారిణి పుష్పలీల శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభమవుతోందని ఆమె వెల్లడించారు.మండలంలోని సర్పంచులు, ఎంపిటిసి లు,వివిధ శాఖల అధికా రులు సమావేశానికి విధిగా హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

## కొడంగల్ నూతన సిఐ రాములకు సన్మానం

**కొడంగల్ రూరల్, జులై 8 ప్రభాతవార్త:**
కొడంగల్ నూతన సీఐ రాములను బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. శనివా రం స్థానిక సీఐ కార్యాలయంలో సీఐ రాములను మండల పరిధిలోని అంగడి రైచూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు బిచ్చిరెడ్డి, వెంకటేశ్వ ర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కావలి అంజి, జిలానీ శాలువాతో సన్మానించారు. కార్యక్రమ లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామశాఖ ముఖ్యకార్యకర్తల సమావేశం

**యాచారం, జులై 8 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామశాఖ ఇంచార్జి బర్ల జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా బర్ల జగదీష్ మాట్లాడుతూ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. మూడవసారి అధికారంలోకి వచ్చేందుకు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నందివనపర్తి గ్రా మం బిఆర్ఎస్‌కు వెన్నుముకలా ఉండబోతుందన్నారు. సుధాకర్ మాట్లాడుతూ పార్టీని మరింత పటిష్టం చేయుటకు నిరంతరం శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జోగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**యాచారం, జులై 8 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా అదే బ్యాచ్‌కు చెందిన గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్ మాట్లాడుతూ చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసు కుంటూ ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్బంగా ఆయన చిన్ననాటి మిత్రులతో కలిసి సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో గునగల్ సర్పంచ్ కాశమల్ల ఇందిర, అయ్యవారిగూడ ఉపసర్పంచ్ నక్క మహేందర్, పెరుమాళ్ల రాజు, పెరుమాళ్ల శేఖర్, నిఖిల్‌కుమార్‌రెడ్డి, మంజు ల, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్కపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

**మాడ్గుల,జులై07,ప్రభాతవార్త:-**
మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి,కుభ్యతాండ,జర్పులతాండలలో కల్వకుర్తి శాస న సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ పర్యటిస్తున్నట్లు మాజీ ఎంపీపీ జర్పుల జైపాల్ నాయక్ తెలిపారు.ఆర్కపల్లి నుండి పల్గుతాండ గ్రామపంచాయితీ లోని పడమటితాండ వరకు1.80లక్షల నిధులతో బిటి రోడ్డు,జర్పులతాండ నుండి దుబ్బతాండ,చెట్లగుట్టతాండ వరకు 2.70లక్షలతో నిధులతో బిటి రోడ్డుకు కుభ్య తాండ నుండి దుబ్బతాండ వరకు 1.60లక్షల నిధులతో బిటి రోడ్డు మక్తతాండ నుండి జర్పులతాండ వరకు 90లక్షల నిధులతో బిటి రోడ్ల నిర్మాణానికి శంకు స్థాపన చేస్తున్నట్లు జైపాల్‌నాయక్ తెలిపారు.

## ఆర్‌ఓబీ నిర్మాణంపై అఖిలపక్షం పోరాట కార్యాచరణ

**-ప్రభుత్వంపై ఒత్తిడికి నిరసన చేపట్టాలని తీర్మానం**

**ఘట్‌కేసర్, జులై 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో అసంపూర్తిగా ఉన్న రైల్వేవంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు మరోసారి పోరాటం చేయాలని అఖిలపక్షం నిర్ణయించింది. ఘట్‌కేసర్ మున్సి పల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్‌హాలులో జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఈమేరకు ఏకగ్రీవంగా తీర్మాణం ఆమోదిం చారు. ఘటకేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వివిధ పార్టీల నాయకు లు హజరై ఆర్‌ఓబీ నిర్మాణంలో జాప్యంపై తమ అభిప్రాయా లను తెలియజేశారు. రాష్ట్ర మంత్రులు మల్లారెడ్డి, ఇంద్రకర ణ్‌రెడ్డిలు గత మున్సిపల్ ఎన్నికల ముందు వచ్చి బాలాజీనగర్ ఇళ్ల క్రమబద్దీకరణ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని, గురు కుల్‌కు కోట్లాది రుపాయల విలువైన ఆస్తులు ఉన్నా అభివృద్ధి చేయడం లేదని, రైల్వేగేటుపై నిర్మిస్తున్న వంతెన గత 15 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందని ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే బాధితు లకు తగిన నష్టపరిహారం చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఆర్‌ఓబీ నిర్మాణం పూర్తి చేసేంత వర కు ప్రభుత్వపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు పోరాట మార్గంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షుల వేముల మహేశ్ గౌడ్, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమాన్, జిల్లా నాయకులు వై.శ్రీనివాస్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, సీపీఎం నాయకులు చింతల యాదయ్య, సబిత, సీపీఐ నాయకులు జయచంద్ర, ఈశ్వర్, ఎంఆర్‌పీఎస్ నేత మీసాల మల్లేశ్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు మారం లక్ష్మా రెడ్డి, ముత్యాలు యాదవ్ పాల్గొన్నారు.


జెడ్పీటిసితో వాదిస్తున్న గోవింద్‌రాజ్‌పల్లి గ్రామస్తులు

## నాయకులు, అధికారుల తీరుకు నిరసనగా సర్పంచ్ రాజీనామాకు సిద్ధం

**హత్నూర జులై 8,ప్రభాతవార్త:** హత్నూర మండలం గోవింద్‌రాజ్‌పల్లి సర్పంచ్ బి.సునితారాజు రాజీనామాకు సిద్ధమైంది. శనివారం హత్నూర మండలంలో జరిగిన కార్యక్రమానికి హజరైన స్థానిక శాసనసభ్యులు మదన్‌రెడ్డికి రాజీనామ పత్రం అందజేయగా, ఆయన వారికి నచ్చజెప్పి నిర్ణయాన్ని ఉపసంహరింపజేశారు.తమ గ్రామం పరిధిలోని 5 సర్వేనెంబర్‌లోని 7 ఎకరాల ప్రభుత్వ గ్రామ ఆవసరాలకు కేటాయించాలని గతంలో చాల సార్లు సంబందిత జిల్లా,మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికి సంబందిత అధికారులు తమ వినతులను పట్టించుకోకుండా, ఇతరులపై పట్టామార్పిడి చేశారని గోవింద్‌రాజ్‌పల్లి గ్రామ సర్పంచ్ బి.సునితారాజు అవేదన వ్యక్తం చేశారు. భూమీ పట్టామార్పిడికి జడ్పీటిసి అంజనే యులే కారణమంటూ ఎమ్మెల్యే ముందు గ్రామ నాయకులు ఆరోపించారు.తన కార్యాయానికి రావాలని సమస్య పరిష్కారం కోరకు చర్యలు తీసుకుందామని చెప్పి మదన్‌రెడ్డి వెళ్ళిపోయాకా, అక్కడే ఉన్న జడ్పీటిసి అంజనేయులుకు, గ్రామస్థులకు మద్య వాగ్వివాదం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి జోక్యం చేసుకొని ఇద్దరికి నచ్చజెప్పి పంపించారు. తమ గ్రామంలో చాలమందికి ఇంకా భూమీ పాసుపుస్తకాలు రాలేవని దరఖాస్తూలు ఇచ్చి నెలలు గడుతుస్తున్న సమస్య పరిష్కారం కాలేదని, ప్రభుత్వ భూమీ సమస్య వెంటనే ఏలా పరిష్కారం అయిందని వారు ప్రశ్నిస్తున్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని గ్రామస్థులు తెలిపారు.

## చికిత్స కోసం ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, జులై 8, ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చేయుత అందిస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన కిందికేరి చంద్రమ్మ ఆనారోగ్యానికి గురికావడంతో గ్రామ బిఆర్ఎస్ నాయకుల వినతి మేరకు ఎమ్మెల్యే చంద్రమ్మ మెరుగైన చికిత్స అందుకునేందుకు ఎమ్మెల్యే మాణిక్‌రావు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2లక్షల 50వేల రూపాయలను మంజూరు చేయించి బాధిత కుటుంబానికి జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందచేశారు. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, గ్రామ ఉప సర్పంచ్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు షబ్బీర్ ఖాన్, వార్డు సభ్యులు సంగారెడ్డి, సునీల్, బిఆర్ఎస్ నాయకులు మహేశ్ మంగలి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేషన్ చైర్మన్ తన్వీర్‌కు శుభాకాంక్షలు


రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ మహ్మద్ తన్వీర్‌కు తీపిని తినిపిస్తున్న హద్నూర్ సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్

**న్యాల్‌కల్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ మంత్రి, బిఆర్ఎస్ మాజా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు మహ్మద్ తన్వీర్‌ను బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. శనివారం మహ్మద్ తన్వీర్ నివాసానికి హద్నూర్ సొసైటీ డైరెక్టర్, హద్నూర్ గ్రామ బిఆర్ఎస్ కమిటి అధ్యక్షులు ఎంఆర్ ప్రవీణ్‌కుమార్ బిఆర్ఎస్ నాయకులతో చేరుకుని మహ్మద్ తన్వీర్ నోటిని మిఠాయితో తీపి చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి ఆత్మకూర్ నగేష్ ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం చేస్తున్న ఆత్మకూర్ నాగేష్ దృశ్యం

**సదాశివపేట, జులై 8, ప్రభాతవార్త:** మండలంలోని ఆరూర్ గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర, శ్రీ కాలభైరవ స్వామి ఆలయాల నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూర్ నగేష్ శనివారం 51వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్బంగా ఆత్మకూర్ నాగేష్ మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన ఆరూర్ గ్రామంలో ఆహ్లాదకర వాతావరణంలో ఆలయాన్ని నిర్మిస్తున్నారని, వచ్చే రోజుల్లో పుణ్యక్షేత్రంగా ఆలయం విరాజిల్లడం తథ్యమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, కొనాపూర్ ఎంపిటిసి సభ్యులు అల్లం లలిత, రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు శివకుమార్, శేఖర్‌రెడ్డి, పట్నం మురళి, బక్కప్ప, దేవిసింగ్, తుల్జారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ తన్వీర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (టిఎస్ఐడిసి) చైర్మన్‌గా నియమితులైన మహ్మద్ తన్వీర్‌ను శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న జహీరాబాద్ ప్రాంతం నుంచి పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మహ్మద్ తన్వీర్‌ను ముఖ్యమంత్రి నియమించడం ఈ ప్రాంతంపై ఆయనకున్న అభిమానం చటుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దీన్, మాజీ మున్సిపల్ ఐర్మన్ మంకాల్ సుభాష్, నాయకులు గుండప్ప, మొగులయ్య గౌతం, అశోక్ శేరి, సంజీవరెడ్డి, ఇజ్రాయిల్ బాబి, మిథున్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్ర పరిశ్రమల కార్పోరేషన్ చైర్మన్ తన్వీర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం